www.kandilinews.com

# కందిలి

న్యూస్.. దారిచూపే దీప శిఖ

బుధవారం | 20.05.2026 సంపుటి: 01 | సంచిక: 252 | వెల: రూ. 4 /- TGTEL/25/A 1800



మీ ప్రాంతంలోని సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదా? అధికారుల చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా ప్రయోజనం కనిపించడం లేదా? ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారా?.. ఇలాంటి సమస్యలు ఏవైనా సరే.. 'కందిలి' దృష్టికి తీసుకురండి.

**70365 45130**

నంబరుకు వాట్సాప్ చేసి వివరాలు అందించండి. అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా కథనాలు అందించి, సమస్యల పరిష్కారానికి మా బాధ్యతగా కృషి చేస్తాం.

ఇట్లు.. టీం కందిలి



# రూ.84 కోట్ల అభివృద్ధి పనులకు... శంకుస్థాపనలు!

- పటాన్ చెరులో సాగిన మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటన
- నియోజకవర్గం పరిధిలోని అయిదు మున్సిపాలిటీలకు.. ఒక్కో మున్సిపాలిటీకీ రూ.15 కోట్ల నిధులు
- భానూరు, ఉస్నానగర్, జిన్నారంలోనూ వివిధ అభివృద్ధి పనులు ప్రారంభం
- పటాన్ చెరు ప్రాంతాభివృద్ధికి ఇందిరాగాంధీ బాటలు వేశారన్న మంత్రి వివేక్ వెంకట్ స్వామి
- కార్యక్రమానికి హాజరైన టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

3 లో




# ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల.. భవన నిర్మాణం కోసం చొరవ చూపుతాం!

- సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్ హామీ
- టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి దృష్టికి తీసుకెళతానని భరోసా
- 200 గజాల్లో భవన నిర్మాణం చేపట్టేలా కృషి చేస్తామని వెల్లడి
- సంగారెడ్డిలో ఘనంగా... ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ వార్షికోత్సవం

సంగారెడ్డి పట్టణంలోని జీఆర్కే ఫంక్షన్ హాల్లో విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ మెదక్ రీజియన్ ప్రథమ మహాసభ మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్ హాజరయ్యారు.

2 లో

కందిలి
న్యూస్.. దారిచూపే దీప శిఖ
www.kandilinews.com



## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల..

# భవన నిర్మాణం కోసం చొరవ చూపుతాం!



- **సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్ హామీ**
- **టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి దృష్టికి తీసుకెళతానని భరోసా**
- **200 గజాల్లో భవన నిర్మాణం చేపట్టేలా కృషి చేస్తామని వెల్లడి**
- **సంగారెడ్డిలో ఘనంగా... ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ వార్షికోత్సవం**

**కందిలి, సంగారెడ్డి**

సంగారెడ్డి పట్టణంలోని జీఆర్కే ఫంక్షన్ హాల్లో విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ మెదక్ రీజియన్ ప్రథమ మహాసభ మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ భవన నిర్మాణం కోసం కృషి చేస్తామన్నారు. ఇందుకోసం 200 గజాల స్థలం కేటాయించి, భవన నిర్మాణం జరిగేలా టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి దృష్టికి తీసుకెళతామన్నారు.

**హామీలు అమలు చేయాలని వినతి!**

ఈ కార్యక్రమానికి హాజరైన ఆర్. రాఘవ రెడ్డి మాట్లాడుతూ, గతంలో ఉద్యోగులకు ఇచ్చిన పలు హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడైనా వాటిని నెరవేర్చేలా చూడాలని కోరారు. వీటిని తక్షణమే ఏర్పాటు చేసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చకపోతే ఉద్యోగుల తరపున పోరాటం చేస్తామని తెలిపారు.

**హామీలు ఇలా!**

- **మౌలిక సదుపాయాలు:** కార్యాలయానికి కుర్చీలు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల నిర్మాణం.
- **అంగన్వాడీ ఉద్యోగులు:** 20 అంగన్వాడీ కేంద్రాలకు 2017 సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ జీతాల చెల్లింపు
- **రవాణా సౌకర్యం:** ఉద్యోగులకు బస్ పాస్‌లు, పీఎఫ్, రిటైర్మెంట్ అయిన వారికి సూపర్ లగ్జరీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం
- **సంక్షేమం:** పీఎఫ్ రిటైర్మెంట్ అయిన వారికి పెన్షన్ సౌకర్యం, ఆఫీస్ డ్యూటీలో ఉన్న ఉద్యోగులకు జేన్ రెస్ట్ రూమ్ సౌకర్యం.














# రూ.84 కోట్ల అభివృద్ధి పనులకు...
# శంకుస్థాపనలు!

- పటాన్ చెరులో సాగిన మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటన
- నియోజకవర్గం పరిధిలోని అయిదు మున్సిపాలిటీలకు.. ఒక్కో మున్సిపాలిటీకీ రూ.15 కోట్ల నిధులు
- భానూరు, ఉస్నానగర్, జిన్నారంలోనూ వివిధ అభివృద్ది పనులు ప్రారంభం
- పటాన్ చెరు ప్రాంతాభివృద్ధికి ఇందిరాగాంధీ బాటలు వేశారన్న మంత్రి వివేక్ వెంకట్ స్వామి
- కార్యక్రమానికి హాజరైన టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**కందిలి, పటాన్ చెరు**

పటాన్‌చెరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా.గడ్డం వివేక్ వెంకటస్వామి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు, స్థానిక ప్రజలు వేలాదిగా తరలివచ్చి మంత్రికి ఘన స్వాగతం పలికారు.

● ఈ సందర్భంగా ఇస్నాపూర్, ఇంద్రేశం, జిన్నారం, గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీలకు , ఒక్కో మున్సిపాలిటీకి రూ.15 కోట్ల చొప్పున పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. మొత్తంగా నియోజకవర్గవ్యాప్తంగా సుమారు రూ.84 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

● భానూర్‌లో రూ.8.30 కోట్ల వ్యయంతో విశాఖ పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి శంకర్ పల్లి-పటాన్‌చెరు రోడ్డు వరకు కంచర్లగూడెం మీదుగా నిర్మించనున్న బీటీ రోడ్డుకు మంత్రి శంకుస్థాపన చేశారు.

● తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్‌నగర్ కేజీబీవీలో రూ.60.94 లక్షలు, జిన్నారం కేజీబీవీలో రూ.70.95 లక్షల వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల పనులకు శంకుస్థాపన చేశారు. సోలక్‌పల్లిలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు.



● ఈ సందర్భంగా మంత్రి డా.గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..1985లో ఇందిరాగాంధీ ఈ ప్రాంతానికి బీడీఎల్, ఓడీఎఫ్ వంటి ప్రతిష్టాత్మక రక్షణ రంగ పరిశ్రమలను తీసుకువచ్చారని గుర్తుచేశారు. ఆమె సేవలను స్మరించుకుంటూ ఈ ప్రాంతంలో ఇందిరమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సముచితమన్నారు.

● భానూర్ కార్మికుల హౌసింగ్ సొసైటీకి స్థల కేటాయింపు చేపడతామని, పటాన్‌చెరు నుంచి శంకర్‌పల్లి వరకు 100 ఫీట్ల రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత పదేళ్లలో లేని విధంగా ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని, జూన్ 2వ తేదీ నుంచి కొత్త పింఛన్ల పంపిణీ ప్రారంభిస్తామని తెలిపారు.

● కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పటాన్‌చెరు అభివృద్ధికి, ముఖ్యంగా విద్యా, మౌలిక వసతుల రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఒకేరోజు రూ.84 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం చారిత్రాత్మకమన్నారు.

● ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు,జిల్లా అధికారులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# పల్లెలను..స్వచ్ఛంగా తీర్చిదిద్దుకోవడమే లక్ష్యం!

- **బొమ్మారెడ్డిగూడెంలో పర్యటించిన**
- **స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతినిధులు**

**కందిలి, సంగారెడ్డి:** చౌటకూరు మండలంలోని బొమ్మారెడ్డి గూడెం గ్రామాన్ని స్వచ్ఛ భారత్ మిషన్ కోఆర్డినేటర్ స్వామి, స్థానిక ఏపీఏ రామ్మోహన్ తదితరులు సందర్శించారు. గ్రామంలో సామూహిక మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు స్వచ్ఛత కోసం చేస్తున్న వివిధ అంశాలను పరిశీలించారు. జల సంరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేయనున్న ఇంకుడుగుంతల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్, పంచాయతీ కార్యదర్శి నరేష్, సర్వన్ నాయక్, గణపతి నాయక్, మూడ్ రాజు, సంతోష్, అభిలాష్ పాల్గొన్నారు.



# పుచ్చలపల్లి సుందరయ్య జీవితం... అందరికీ ఆదర్శం!

- **దేశ రాజకీయాల్లో ఆదర్శవంతమైన నాయకుల్లో అగ్రగామి సుందరయ్యే**
- **సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు**

**కందిలి, సంగారెడ్డి:** పుచ్చలపల్లి సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా... సుందరయ్య పోరాటం!**

ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య భూసామ్య విధానాలతో పాటు దళితవాడల్లో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి కుల వ్యవస్థ, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. సుందరయ్య చివరి శ్వాస వరకు ప్రజల కోసమే జీవించారని చెప్పారు. ప్రజల్లో అభద్రతాభావాలను సృష్టించే బీజేపీ ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. దేశ రాజకీయాల్లో ఆదర్శవంతమైన నాయకులలో అగ్రగామి పుచ్చలపల్లి సుందరయ్య అని, రాజకీయ విభేదాలతో నిమిత్తం లేకుండా వారిని అభిమానించేవారన్నారు.ఉన్నత విలువలు పాటించి నెహ్రూ లాంటి వారి అభిమానాన్ని సైతం చూరగొన్న మహావ్యక్తి అని కొనియాడారు. రాజకీయంగా విభేదించే వారిని సైతం ఆయన గౌరవించే వారని తెలిపారు. నిబద్ధత కలిగిన అసాధారణ వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని వివరించారు. సమాజం కోసం త్యాగం చేయడం, ప్రజల పట్ల నమ్రత, నమ్మకం, పోరాటాల పట్ల నిబద్ధత, మార్క్సిస్ట్ సిద్ధాంతం పట్ల అచంచల విశ్వాసం ఆయన సొంతమన్నారు. ఆయన నిర్మించిన ఉద్యమం, చూపించిన బాట, నెలకొల్పిన విలువలు నేటితరం కార్యకర్తలు అనుసరించి ముందుకు సాగడమే ఆయనకు నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మల్లేశం, మాణిక్, జిల్లా కమిటీ సభ్యులు రేవంత్, యాదగిరి, కృష్ణ, నాయకులు అశోక్, సతీష్, లక్ష్మణ్ , విఠల్, ప్రసన్న, దేవరాజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఆందోల్ నియోజకవర్గం వెండికోల్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవం ఘనంగా జరుగుతోంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి హాజరయ్యారు. రేణుకా ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దయతో ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించారు.**

**కందిలి, అందోలు**





Printed by SAKETH PUBLICATIONS, Published by Surkanti Rajender Reddy on behalf of Surkanti Rajender Reddy. Printed at Sangareddy and Published at H.No. 5-8-134/8, Plot No.75, Chanakyapuri Colony, Near St.Anthony School, Sangareddy, Telangana- 502001, Editor: Surkanti Rajender Reddy, RNI. NO. TGTEL/25/A 1800. Ph.7036545130. Emai id: Kandilinews@gmail.com